
ఉత్సాహంగా 'సాక్షి' స్పెల్-బీ

- విద్యార్థుల నుంచి విశేష స్పందన
- విషయ పరిజ్ఞానం, పోటీతత్వం పెరుగుతుందని ఆశాభావం
- నాలుగు కేటగిరీల్లో పరీక్ష నిర్వహణ



స్పెల్-బీ పరీక్ష రాస్తున్న విద్యార్థులు, పర్యవేక్షిస్తున్న ఉపాధ్యాయులు

ఆలేరురూరల్ : 'సాక్షి' మీడియా ఆధ్వర్యంలో ఆలేరు పట్టణ కేంద్రంలోని ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో బుధవారం నిర్వహించిన స్పెల్- బీ పరీక్షకు విశేష స్పందన లభించింది. ఈ పరీక్షను నాలుగు కేటగిరీలుగా నిర్వహించారు. మొదటి కేటగిరీలో 1,2వ తరగతి విద్యార్థులు, రెండవ కేటగిరీలో 3,4వ తరగతి విద్యార్థులు, మూడవ కేటగిరీలో 5,6,7వ తరగతి, నాలుగవ కేటగిరీలో 8,9,10వ తరగతి విద్యార్థులు పరీక్ష రాశారు. ఈ పరీక్షకు విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పరీక్షలు రాయడం వలన విద్యార్థులకు పోటీ పరీక్షలపై అవగాహన, విషయ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు. 'సాక్షి' మీడియా ఆధ్వర్యంలో ఇలాంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త పదాలు తెలుసుకున్నా



స్పెల్ - బీ పరీక్ష బాగా రాశాను. కొత్త పదాలు నేర్చుకున్నాను. బుక్స్‌లో లేని పదాలు కూడా ఉన్నాయి. అవి ఏంటో తెలుసుకునే అవకాశం కలిగింది. జోనల్ రౌండ్ కూడా సెలక్ట్ అవుతానన్న నమ్మకం ఉంది.

– వి.సహర్షిత్ 2వ తరగతి

పోటీ పరీక్షలకు దోహదం



స్పెల్- బీ పరీక్ష బాగా రాశాను. జోనల్, ఫైనల్ రౌండ్‌కు కూడా అర్హత సాధిస్తాను. ఇంగ్లిష్ పదాలు మరిన్ని నేర్చుకోవాలనిపిస్తుంది. స్పెల్- బీ పరీక్ష బాగుంది. ఈ పరీక్ష వలన పోటీ పరీక్షలపై అవగాహన ఏర్పడింది.

– ప్రహర్ష, 5వ తరగతి

ఆనందంగా ఉంది



స్పెల్ బీ పరీక్ష రాసినందుకు ఆనందంగా ఉంది. ఏటా ఇలాంటి పరీక్షలను ప్రతి స్కూల్‌లో నిర్వహించాలి. స్పెల్ - బీ పరీక్ష విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. చాలా పదాలకు సంబంధించిన స్పెల్లింగ్స్ తెలుసుకున్నాం.

– డి.హర్షవర్థిని, 7వ తరగతి

ఉత్సహం పెరుగుతుంది



పోటీ అనేది ఏ స్థాయిలో ఉంటుందో స్పెల్ - బీ పరీక్ష రాయడంతో అర్థమైంది. స్పెల్ - బీ విద్యార్థులకు చాలా ఉపయోగపడే పరీక్ష. ఉత్తమ ఫలితం సాధించేందుకు బాగా కష్టపడాలి. స్పెల్ - బీ పరీక్ష నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాం.

– ఎం.అక్షిత, 9వ తరగతి

విద్యార్థులకు ఉపయోగపడుతుంది



సాక్షి స్పెల్ -బీతో విద్యార్థుల మధ్య ఆరోగ్యవంతమైన పోటీ ఏర్పడుతుంది. ఇంగ్లిష్‌ను కష్టంగా కాకుండా ఇష్టంగా నేర్చుకునేందుకు స్పెల్ బీ ఉపయోగ పడుతుంది.

– ఇందిర, ఏకశిల హైస్కూల్ ప్రిన్సిపాల్

నేడు బీర్ల అయిలయ్య నామినేషన్

యాదగిరిగుట్ట: ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నట్లు బీర్ల అయిలయ్య తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం 12.30గంటలకు నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, తీన్మార్ మల్లన్న హాజరుకానున్నట్లు తెలిపారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూధన్‌రెడ్డి, కానుగు బాలరాజుగౌడ్, భిక్షపతిగౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ రఘుఅఖిల

భువనగిరి : హైదరాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీలో పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన 7వ తరగతికి విద్యార్థి ఎస్‌కె ఆర్షద్ క్యాడెట్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించాడు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ రఘుఅఖిల, తైక్వాండో మాస్టర్ గుర్రం రాధ, తదితరులు ఆర్షద్‌ను అభినందించారు.

క్లుప్తంగా

తహసీల్దార్‌కు ఫిర్యాదు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంతో పాటు గ్రామాల్లో ఉన్న పెట్రోల్ బంకుల్లో అసౌకర్యాలపై బుధవారం స్థానిక తహసీల్దార్ డి.రాంప్రసాద్‌కు డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. రాత్రి వేళల్లో పెట్రోల్ బంకులు ఓపెన్ చేయడం లేదని, తాగు నీటి సదుపాయం కల్పించడం లేదని, మరుగుదొడ్లు, ఏయిర్ ప్రెషర్స్, అగ్నిమాపక సామగ్రి వంటి సదుపాయాలు లేకుండా నిర్వహిస్తున్న పెట్రోల్ బంకుల యజమానులపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం అధ్యక్షుడు పరశురాములు, రాజు, కృష్ణ, మల్లేష్ తదితరులున్నారు.

పాఠశాలల బస్సుల తనిఖీ

చౌటుప్పల్ : పట్టణంలో వివిధ పాఠశాలలకు చెందిన బస్సులను బుధవారం జిల్లా రవాణా అధికారులు తనిఖీ చేశారు. పలు విద్యాసంస్థలకు చెందిన 7బస్సులను జిల్లా రవాణా అధికారి యాస సురేందర్‌రెడ్డి తనిఖీలు నిర్వహించారు. బస్సుల్లో రక్షకులు లేకపోవడం, పర్మిట్, డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సురెన్స్, ఆర్సీ, పొల్యూషన్ సర్టిఫికెట్ లేకపోవడాన్ని గుర్తించారు. బస్సుల్లో కెపాసిటీకి మించి విద్యార్థులను తరలిస్తుండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా 15ఏళ్ల గడువు దాటిన మూడు బస్సులను గుర్తించి సీజ్ చేశారు.

జనగామ జిల్లాలో ఆలేరు మండల వాసి మృతి

బచ్చన్నపేట : జనగామ జిల్లాలో ఆలేరు మండలానికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. బచ్చన్నపేట ఎస్ఐ కంకల సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొడవటూర్ నుంచి బచ్చన్నపేటకు వెళ్లే దారిలో ఆలింపూర్ క్రాస్‌రోడ్డు వద్ద గోదావరి కెనాల్ కల్వర్టు కింద ఓ మృతదేహం ఉండడాన్ని స్థానిక గ్రామస్తులు గమనించారు. దీంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలించారు. మృతుడి శరీరంపై పలుచోట్ల గాయాలున్నట్లు పోలీసులు గుర్తించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో మృతదేహాన్ని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టు మార్టం వద్ద భద్రపర్చారు. అనంతరం ఎస్ఐ సతీష్ కేసు విచారణ చేపట్టి మృతుడి వివరాలను సేకరించారు. మృతుడు దివ్యాంగుడైన మైలారం ప్రకాష్(40) అని, అతడిది ఆలేరు మండలంలోని కొల్లూరు స్వగ్రామని, 20ఏళ్ల క్రితం వివాహం కాగా ప్రస్తుతం భార్యతో కలిసి ఆలేరులో నివాసముంటున్నారని, మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారని, ఐదు నెలలుగా భార్యతో గొడవపడి విడిగా ఉంటున్నాడని తెలిపారు.

కమ్యూనిస్టులను చట్టసభలకు పంపించాలి

రామన్నపేట : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే కమ్యూనిస్టులను చట్టసభల్లోకి పంపించాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు బొంతల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం రామన్నపేటలో జరిగిన సీపీఎం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. పేదలకు ఉచితంగా విద్య, వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మేక అశోక్‌రెడ్డి, జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, కూరెళ్ల నర్సింహాచారి, బోయిని ఆనంద్, గాదె నరేందర్, బల్గూరి అంజయ్య, నాగటి ఉపేందర్, కల్లూరి నగేష్, విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, కందుల హన్మంత్, ఎండీ రశీద్, మేడి గణేష్, గంటెపాక శివ, కుమార్, మెట్టు శ్రవన్ తదితరులు పాల్గొన్నారు.


కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి కోరారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో మండల యూత్ అధ్యక్షుడు మాదగోని శేఖర్, బోయ దేవేందర్, సుర్వి నర్సింహ, శ్రీనివాస్, భార్గవ్, శివ ఉన్నారు.

కీలకపాత్ర పోషించాలి



మాట్లాడుతున్న చింతల దామోదర్ రెడ్డి

చౌటుప్పల్ : బీఆర్ఎస్ విజయంలో యువజన విభాగం కార్యకర్తలు కీలకపాత్ర పోషించాలని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.సమావేశంలో బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్, వెంకటేష్, ఆలె నాగరాజు, పరమేష్, మున్నా, శివకుమార్, బాలరాజు, శివ, మణి పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశం ఇస్తే మూసీ ప్రక్షాళన చేస్తా

- బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి



మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇస్తే ప్రధాని మోదీ కాళ్లు పట్టుకోనైనా మూసీ ప్రక్షాళన చేస్తానని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని నేతన్న విగ్రహం నుంచి నేతాజీ విగ్రహం వరకు బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఓటర్లను కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయని పైళ్ల శేఖర్‌రెడ్డికి ఓటు హక్కు అడిగే లేదన్నారు. తనను గెలిపిస్తే ఐటీ పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి కల్పిస్తానని, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు బీజేపీ ఏపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు మాట్లాడుతూ బీజేపీని గెలిపిస్తే బీసీనే సీఎం అవుతాడన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్‌సుందర్‌రావు బీజేపీ పట్టణ అధ్యక్షుడు దోర్నాల సత్యం, మండల అధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, కోకన్వీనర్ రాచకొండ కృష్ణ, పడమటి జగన్ మోహన్‌రెడ్డి, సుర్కంటి రంగారెడ్డి, రాజిరెడ్డి, చింతల రామకృష్ణ, కొంతం శంకర్, గణేశ్, గంజి బస్వలింగం, డబ్బికార్ సాహేశ్ పాల్గొన్నారు.

ఖిలాపై కమలం వికసించబోతోంది

భువనగిరి : భువనగిరి ఖిలాపై కమలం వికసించబోతుందని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఆయన భువనగిరిలో నామినేషన్ వేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. మూసీ ప్రక్షాళన చేస్తామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం.. హామీని అమలు చేయలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని ఆరోపించారు. 10వ తేదీన భారీ ర్యాలీతో వచ్చి మరో సెట్ నామినేషన్ వేస్తానని చెపఆపరు. ఆయన వెంట ఆంధ్రప్రదేశ్ బీజేపీ మాజీ అధ్యక్షుడు సోము వీరరాజు, జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశంభాస్కర్, జిల్లా ఇన్‌చార్జ్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే



సమావేశంలో మాట్లాడుతున్న మల్లేషం

మోత్కూరు : ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఎం సీనియర్ నాయకుడు పులిపలుపుల మల్లేషం అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు మండలాల్లో పార్టీ ప్రాంతీయ కార్యాలయాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేటి నాయకులు రాజకీయ విలువలను, ప్రజా సంక్షేమాన్ని మరిచి తమ స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారన్నారు. డబ్బులతో ప్రజలను మభ్యపెట్టి అమలు చేయలేని హామీలతో అధికారంలోకి రావాలనే ఆలోచన తప్ప సమస్యల పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్న వామపక్షాల అభ్యర్థులను చట్టసభల్లో ప్రాతినిథ్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శులు గుండు వెంకటనర్సు, మద్దెపురం రాజు, బుర్రు అనిల్‌కుమార్, నా యకులు కందుకూరి నర్సింహ, ప్రభాకర్, పానుగుల్ల రమేష్, ముత్తమ్మ, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, భిక్షం పాల్గొన్నారు.

ఉరివేసుకొని యువకుడి బలవన్మరణం

రామన్నపేట : మనస్థాపంతో ఓ యువకుడు ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కంబాలపల్లి లింగయ్యకు ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్నకుమారుడు కంబాలపల్లి మల్లేష్(24) హర్వేస్టర్, జేసీపీలను కిరాయికి తెప్పించి నడిపిస్తూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్నాడు. అయితే సెప్టెంబర్ నెలలో అతడిపై మండల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో కోర్టు రిమాండ్ విధించింది. వారం రోజుల క్రితం మల్లేష్ కండీషన్ బెయిల్‌తో బయటకు వచ్చాడు. కేసు విషయంలో మనస్థాపానికి గురైన మల్లేష్ బుధవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మల్లేశంపై నమోదైన కేసులో మరికొందరి ప్రమేయం ఉన్నప్పటికీ అతడి ఒక్కడిపైనే కేసు నమోదు చేసి జైలుకు పంపారని, ఎస్ఐ వైఖరితోనే ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి బంధువులు, గ్రామస్తులు ఆరోపిస్తూ గ్రామంలో రాస్తారోకో నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఏసీపీ ఎస్.మొగులయ్య, సీఐ చింతా మోతీరాం సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన కారులతో మాట్లాడారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి ఆందోళనను విరమింపజేశారు. అనంతరం మృతదేహాన్ని రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

అకాల వర్షం.. ఆందోళనలో రైతాంగం



చౌటుప్పల్ : మార్కెట్ యార్డులో వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఎత్తుతున్న రైతులు

చౌటుప్పల్ : మండలంలో బుధవారం కురిసిన అకాల వర్షానికి పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. ఆరబోసుకున్న ధాన్యాన్ని కుప్పలు పోసుకునేందుకు అవస్థలు పడ్డారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి సందర్శించారు. తడిసిన ధాన్యం కుప్పలు, కాంటా వేసిన బస్తాలను పరిశీలించారు.

గుండాల : మండలవ్యాప్తంగా మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం రాశులతో పాటు ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. గుండాలలో బండ మీద పోసిన వరి ధాన్యం వర్షానికి కొట్టుక పోయింది. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు లేక ఇబ్బందులు పడాల్సి వస్తోందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యాన్ని త్వరితగతిన తూకం వేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



చౌటుప్పల్ : టార్పాలిన్లలో నిలిచిన వర్షపు నీటిని తొలగిస్తున్న రైతులు



గుండాల : ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని ఎత్తుతున్న మహిళా రైతు

కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ



భువనగిరి : నామినేషన్ పత్రాలు అందజేస్తున్న కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి వల్లందాసు ఆదినారాయణ



భువనగిరి : నామినేషన్ పత్రాలు అందజేస్తున్న దళిత బహుజన పార్టీ అభ్యర్థి బీరం సతీష్



యాదగిరిగుట్ట : నామినేషన్ పత్రాలు అందజేస్తున్న స్వతంత్ర అభ్యర్థి మోరిగాడి కృష్ణ



బీర్ల అయిలయ్య తరఫున నామినేషన్ వేస్తున్న ఈరసరపు యాదగిరి, ఎంపీపీ శ్రీశైలం, అశోక్

భువనగిరి : భువనగిరిలో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ కార్యాలయ పరిధిలో ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్ల పర్వం బుధవారం కొనసాగింది. భువనగిరి రిటర్నింగ్ కార్యాలయంలో ఆరుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేయగా ఆయన వెంట మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, ప్రమోద్‌కుమార్ ఉన్నారు. బీజేపీ అభ్యర్థిగా గూడూరు నారాయణరెడ్డి నామినేషన్ దాఖలు చేయగా ఆయన వెంట బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు, జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాశం భాస్కర్ నామినేషన్ పత్రాలను అందజేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా వల్లందాసు ఆదినారాయణ,గుండు సంజీవులు, దళిత బహుజన పార్టీ అభ్యర్థిగా బీరం సతీష్ నామినేషన్ పత్రాలను అందజేశారు. అలాగే ఆదార్ పార్టీ అభ్యర్థిగా నీల నర్సింహ రెండో సెట్ నామినేషన్లను రిటర్నింగ్ అధికారి అమరేందర్‌కు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బెబల్ అభ్యర్థిగా ఆదినారాయణ నామినేషన్ వేశారు.

ఆలేరులో..

యాదగిరిగుట్ట: ఆలేరు నియోజకవర్గంలో బుధవారం 8 నామినేషన్లు వేశారని ఆర్వో వీరారెడ్డి తెలిపారు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి తరఫున మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య తరఫున అతడి సతీమణి బీర్ల అనిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి, విద్యార్థి రాజకీయ పార్టీ నుంచి బుగ్గ శ్రీకాంత్, ధర్మ సమాజ్ పార్టీ నుంచి రాసాల వినోద్ కుమార్, స్వతంత్ర అభ్యర్థులుగా మొరిగాడి కృష్ణ, జాలిగం శ్రీకాంత్, పాలడుగు ఉపేంద్ర నామినేషన్లు వేశారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, ఆల్డా చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, ఎంపీపీలు చీర శ్రీశైలం, గంధమల్ల అశోక్, సర్పంచ్ బీర్ల శంకర్ పాల్గొన్నారు.

తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న భూమయ్య

రాజాపేట : తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ కొండా భూమయ్య అన్నారు. మండల కేంద్రానికి చెందిన ముక్కర్ల యాదగిరి ఇటీవల మృతి చెందాడు. టాటా జీఏజీ పాలసీ కింద యాదగిరికి మంజూరైన రూ. 10 లక్షల చెక్కును బుధవారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రతీ పాలసీదారుడు ఏడాదికి రూ. 399 చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఈ సమావేశంలో జనరల్ మేనేజర్ భాస్కర్, సౌత్‌జోన్ డీజీఎం గోవిందరాజన్, ఐపీపీబీ భువనగిరి బ్రాంచ్ సీనియర్ మేనేజర్ నవీన్, రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్ పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



సంస్థాన్ నారాయణపురం : ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

తుర్కపల్లి: ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సీఐ సురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పోలీసులు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై రాఘవేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని చౌటుప్పల్ ఏసీపీ మొగిలయ్య అన్నారు. మండలంలో బుధవారం కేంద్ర బలగాలు కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ మహేష్, ఎస్ఐ రాఘవేంద్ర, ఏఎస్ఐ శ్రీనివాస్, లింగారెడ్డి, సింగం, నరేష్ పాల్గొన్నారు.

ప్రలోభాలకు లోనుకావద్దు

యాదగిరిగుట్ట రూరల్ : ప్రజలు ప్రలోభాలకు లోనుకావద్దని, స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అడిషనల్ డీసీపీ రవికుమార్ కోరారు. బుధవారం యాదగిరిగుట్ట మండలం సైదాపురంలో కేంద్ర బలగాలు, రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు ఏ సమస్య ఉన్నా వెంటనే తమ దృష్టికి తేవాలని కోరారు. కవాతులో ఏసీపీ శివరాంరెడ్డి, సీఐ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలి

బొమ్మలరామారం : ఈ నెల 11న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ కోరారు. బుధవారం మండల కేంద్రంలో మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఇటుకల దేవేందర్, మైలారం రామకృష్ణ, పర్రె వెంకటేష్, మైలారం జంగయ్య, మందాల రామస్వామి, బాబు, సుదర్శన్, మైలారం ఈశ్వర్, ఎల్లేష్, బొర్ర నర్సింహ్మ, సుంచు యాదగిరి, బాణాల బాల్ నర్సింహ, మైలారం నర్సింహ, రాజు, రామకృష్ణ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

● ఓట్ల పీర్లు!



ఈ ఫొటో చూసి.. మొహరం సందర్భంగా పీర్ల ఊరేగింపు అనుకుంటే పొరపాటే. భువనగిరిలో బుధవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నామినేషన్ దాఖలు సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పలువురు పీర్లతో పాల్గొన్నారు.

వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు

భువనగిరి : పట్టణంలోని పలు వార్డులకు చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వలిగొండ మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన పలువురు బుధవారం రాత్రి బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి, ఆ పార్టీ నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు, పహిల్వాన్‌పురం సర్పంచ్ తుమ్మల వెంకట్‌రెడ్డి, జంగారెడ్డి పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని బొల్లేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోద రాహుల్ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బుధవారం బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డిల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు, నీల ఓం ప్రకాష్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, వెంకట్ గౌడ్, జక్క రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యూత్ విభాగం అధికార ప్రతినిధిగా గణేశ్

బొమ్మలరామారం : మండలంలోని మర్యాలకు చెందిన తూంకుంట గణేష్‌ను బీఆర్ఎస్ యూత్ విభాగం మండల అధికార ప్రతినిధిగా నియమిస్తూ బుధవారం బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి నియమాకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గణేశ్ మాట్లాడుతూ నియమానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడిగా శ్రీశైలం

యాదగిరిగుట్ట: మండలంలోని మల్లాపురం బీఆర్ఎస్ గ్రామశాఖ ఉపాధ్యక్షుడిగా గౌడ శ్రీశైలంను నియమిస్తూ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి బుధవారం నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో వెంకట య్య, బీరు మల్లయ్య, భిక్షపతి, కర్రె నాగరాజు, మల్లేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

రాజాపేట : మండలంలోని పాముకుంట, నర్సాపురం, కుర్రారం, దూదివెంకటాపురం గ్రామాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. నాగిర్తి రాజిరెడ్డి ఆధ్వర్యంలో పాముకుంట సర్పంచ్ చిందం నర్సమ్మ, వార్డు సభ్యులు రంగ సంధ్య, జంగ అంబేద్కర్, రంగ ఉపేందర్, బాలమణి, వెంకటాపురం సరోజిని, ఉప్పలమ్మ, రంగ నాగరాణి, నర్సాపురం నుంచి పంజాల జహంగీర్, దుబ్బాసి ప్రశాంత్, ఐరేని సంతోష్, వంశీగౌడ్, గణేష్, శ్రీను, భాస్కర్‌రెడ్డి, రాజు, కుర్రారం నుంచి పెంటపర్తి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు బూర్గు రమేష్, రావుల చంద్రయ్యతో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.

భువనగిరి రూరల్: తెలంగాణ ఉద్యమకారుడు, నందనం గ్రామానికి చెందిన మొలుగు లక్ష్మయ్య బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో తెలంగాణ ఉద్యమకారులకు విలువ లేకుండా పోయిందని ఆయన విమర్శించారు.